శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జిల్లా పరిషత్ కార్యాలయ భవనానికి నూతన పేరు ఆమోదం




**నెల్లూరు అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త:** జిల్లాలో విశిష్ట సేవలందించిన వెంకటగిరి మాజీ శాసనసభ్యులు, జెడ్పీ మాజీ చైర్మన్ దివంగత నల్లపరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేరును నూతన జిల్లా పరిషత్ కార్యాలయ భవనానికి పెట్టేందుకు సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించగా ప్రభుత్వ అనుమతి కోసం తీర్మానాన్ని పంపుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు.

## ఆర్టీసీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

**నెల్లూరు,జనవరి27 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు రీజియన్ పరిధిలోని 7 డిపోల్లో ఫిబ్రవరి 2వతేదీ వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించనున్నామని సంస్థ రీజనల్ మేనేజర్ పివి.శేషయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతు ఈ వారోత్సవాలను 7రోజులపాటూ వివిధ అంశాలమీద నిర్వహించనున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రమాద సహిత డ్రైవర్లను, సిబ్బందిని గుర్తించి వారికి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలు, చేపట్టాల్సిన జాగ్రత్తలను నిపుణుల ద్వారా తెలియజేయటం జరుగుతుందన్నారు. అలాగే ప్రమాద సహిత సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్‌లను నిర్వహించనున్నామన్నారు. ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు అందించి ప్రోత్సహించటం జరుగుతుందన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ పాలక మండలి సమావేశం




**నెల్లూరు అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త:** శుక్రవారం ఉదయం నెల్లూరు జెడ్పీ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ పాలక మండలి సమావేశం ప్రారంభం కాగా జెడ్పీ సీఈవో చిరంజీవి సభను కొనసాగించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, జెడ్పీటీసీ, ఎంపీపీ సభ్యులు అడిగిన పలు సమస్యలపై జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆయా శాఖల అధికారుల సమక్షంలో చర్చించారు. ముందుగా ఇటీవల మరణించిన వెంకటగిరి జెడ్పీటీసీ సభ్యులు కోలా వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని సభ్యులు నివాళులర్పించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ సభనుద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసి, జిల్లాను ప్రగతిపథంలో నడిపించాలని పిలుపు నిచ్చారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థమయ్యేలా ముద్రించిన విజయ దీపికలను అందజేయనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కోసం కృషి చేస్తూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం శాఖల వారీగా సమీక్షించారు. ముందుగా వైద్యారోగ్యశాఖ, విద్యాశాఖ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, డ్వామా, వ్యవసయా శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్ర మాలను ఆయా శాఖల అధికారులు సభకు వివరించారు. సభలో ప్రధానంగా ఆరోగ్యశ్రీ, నాడు నేడు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం విజయ దీపిక పుస్తకాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో మంత్రి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జెడ్పీటీసీ సభ్యులు సూచించిన ప్రతి సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, అధికారులకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. సభలో ప్రధానంగా ప్రైవేట్ వైద్యశాలల్లో ఆరోగ్యశ్రీ సక్రమంగా అమలు కావడంలేదని సభ్యులు తెలిపారని, ఈ విషయమై పరిశీలించి మరింత సమర్థవంతంగా ఆరోగ్యశ్రీ సేవలు ప్రజలకు అందేలా చర్యలు చేపడతామన్నారు. అలాగే అనేక అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు మంజూరు చేయాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారని, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.1300 కోట్లు మనకు రావాల్సి ఉందని, మార్చి లోగా ఈ నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని, ఈ నిధులు రాగానే పెండింగ్ బిల్లులన్నీ చెల్లించేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎక్కడా ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు చేపట్టామని చెప్పారు. ప్రధానంగా నెల్లూరు పెన్నా, మేకపాటి గౌతమ్‌రెడ్డి, సంగం బ్యారేజీలను ముఖ్యమంత్రి జాతికి అంకితం చేయడంతో రైతాంగానికి ఎక్కడా ఇబ్బంది లేకుండా పుష్కలంగా సాగునీరు అందుతుందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు విజయదీపికలను తిరిగి అందించేందుకు చర్యలు చేపట్టిన జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, విఠపు బాలసుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణరెడ్డి, గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్, ఎన్డీసీసీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ, డీఎంహెచ్‌వో పెంచలయ్య, ఇరిగేషన్ సీఐ హరినారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ యూత్ ఫౌండేషన్‌కు అరుదైన గౌరవం



**నెల్లూరుటౌన్, జనవరి 27, ప్రభాతవార్త:** ఆల్ఫా మెరైన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్ యూ త్ ఫౌండేషన్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కా ర్యక్ర మానికి హాజరైన బి.సురేష్ మాట్లాడుతూ ఆల్ఫామరైన్ సంస్థ ఆహ్లాదకర వాతా వం ణం,సిబ్బంది క్రమశిక్షణ మరియు వారు చేపట్టిన సాం స్కృతిక కార్యక్రమాలను కొని యాడారు. ఆర్ యూత్ ఫౌండేషన్ చైర్మన్ పి.ఏడుకొండలును అభినందించారు. ఆవి ర్భావం, ప్రకృతి విపత్తుల సమయాల్లో సంస్థ ద్వారా చేపడుతున్న సహాయక కార్యక్ర మాల గురించి నిరుపేద కుటుంబాలకు, విద్యార్థులకు వీరు చేస్తున్న సహాయ సహ కారాల గురించి వివరించారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు అందుతున్న అరుదైన గుర్తింపు చాలా ఆనందంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సురేష్, సి.హె చ్.జగదీష్, ఎం.వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులు క్రమశిక్షణతో మెలగాలి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ కార్యదర్శులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా మెలగాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 41/1 మూలపేట సచివాలయాన్ని కమిషనర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో సంక్షేమ పథకాలు అందేలా విధులు నిర్వర్తించాలన్నారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ధరించాలని కమిషనర్ ఆదేశించారు.

# జగన్ అరాచక పాలనకు ముగింపు యువగళం నాంది



నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్రంలో వైసీపీ అరాచకపు పాలనకు, ఆపార్టీ నేతలు చేస్తున్న అన్యాయాలకు, అక్రమాలకు, నారా.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వాటికి చరమగీతం పాడేందుకు ఈ పాదయాత్ర నాంది కానుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో యువగళం పాదయాత్ర నేడు ప్రారంభం అయింది. ఈ సందర్భంగా లోకేష్‌తోపాటు పాదయాత్రలో పాల్గొంటున్న రవిచంద్ర విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ హయాంలో అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల పాలనలో ఏనాడు కక్షలు కార్పణ్యాలు లేవన్నారు. ఎంతోమంది సీఎంలు ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సమస్యలపై పోరుకే ప్రాధాన్యత ఇచ్చారని, జగన్ ప్రతిపక్షాలపై కక్షలు, కార్పణ్యాలే ధ్యేయంగా పనిచేస్తున్నాడని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో తల్లి, చెల్లి ఆత్మహత్యలు చేసుకుంటారో తెలియని పరిస్థితులు ఉన్నాయన్నారు. జీతాలు రాని ఉద్యోగస్తులు, పింఛన్లు రాని, పదవి విరమణ ఉద్యోగస్తులు దిక్కుతోచక అయోమయంలో ఉన్నారని వెల్లడించారు. కనీస మౌళిక వసతులు లేని గ్రామాలు, పట్టణాలతో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వైసీపీ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్షపార్టీల నాయకులను అడుగు బయట పెట్టకుండా భయానక పరిస్థితులను సృష్టిస్తూ, సమస్యలపై అధికారులకు వినతిపత్రం ఇచ్చినా వారికి అరెస్టు చేస్తున్న దౌర్భాగ్యం రాష్ట్రంలో నెలకొందన్నారు. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, యువత, రైతు, మహిళా సంఘాలు వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నించలేని స్థితులను రేకెత్తిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రాన్ని కాపాడేందుకు యువగళం పాదయాత్రతో లోకేష్ సాహసోపేతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బీద అన్నారు. బావితరాల భవిష్యత్ కోసం టీడీపీ లోకేష్ చేపట్టిన యువగళాన్ని ప్రజలు ఆశీర్వదించాలని, యువగళంలో ప్రతి ఒక్కరు అడుగు కలపాలని, యువకులంతా ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని గద్దెదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితో నారా.చంద్రబాబు నాయకత్వంలోని వైసీపీని గద్దె దించేందుకు యువగళం వేదిక కావాలని బీద.రవిచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని.రామారావు నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్ పలువురు జిల్లాలోని నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సహాయం అందించాలి




**కావలి, జనవరి 27 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాద బాధితులకు మొదటి గంటలోనే వైద్యం అందించగలిగితే వారి ప్రాణాలను కాపాడవచ్చునని కావలి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందరరావు తెలిపారు. కావలి ఆర్టీసి గ్యారేజిలో శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ట్రాఫిక్ ని యమాలను పాటించకపోవడం, మానవతప్పిదాల వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదాల్లో గంటకు 16 మంది మరణిస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాద బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలిస్తే ఈ మరణాలను నివారించవచ్చునన్నారు. మంచి ప్రదాత చట్టం (గుడ్ సమరిటన్‌లా) ప్రకారం రోడ్డు ప్రమాద బాధితులకు సేవలందించే వారికి తగు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. వారు ఎలాంటి విచారణలకు హాజరుకానవసరం లేదన్నారు.ప్రజలు ఈ చట్టంపై అవగాహన పెంచుకొని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ మరణాలను నివారించాలన్నారు. కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ వారమంతా డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు, వైద్య పరీక్షలు, కుటుంబ కౌన్సిలింగ్, ప్రథమ చికిత్స, రక్తదాన శిబిరం, ఉత్తమ డ్రైవర్లకు సత్కారం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.ఆర్.బాబు, గ్యారేజి ఇన్‌చార్జ్ ఖాజామొహిద్దీన్, పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో శానిటేషన్ అధ్వానంగా మారింది !



కావలి, జనవరి 27 ప్రభాతవార్త కావలి మున్సిపల్ అధికారుల పనితీరుపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని, శానిటేషన్ అధ్వానంగా, ఘోరంగా మారిందని కావలి ఆర్డీవో, మున్సిపల్ స్పెషలాఫీసర్ శీనానాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావలి మున్సిపల్ కార్యాలయ ఛాంబర్‌లో స్పెషలాఫీసర్ అయిన ఆర్డీవో శీనానాయక్ శుక్రవారం మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మున్సిపల్ పరిధిలో ఎన్ని శాఖలు, ఎంతమంది ఉద్యోగులు, ఎవరెవరు ఏఏ పనులు చేస్తున్నారు అన్న వివరాల్ని అడిగి తెలుసుకున్నారు. కావలి ప్రజలకు శానిటేషన్ చాలా ఇబ్బందిగా మారిందని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అవినీతి ఆరోపణల కథనాలు పొద్దస్తమానం వస్తున్నాయని ఏమిటని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ పరిధిలోని ఆయా శాఖల పనితీరులో ఇక ఫిర్యాదులు చోటుచేసుకుంటే కుదరదని, స్పెషలాఫీసర్‌గా కొరడా ఝుళిపించి తానేంటో చూపిస్తానని ఆర్డీవో హెచ్చరికలు చేసినట్లు తెలిసింది. శానిటేషన్ పరిస్థితి ఇలావుంటే పట్టణంలో చట్టవిరుద్ధంగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్లు, నిర్మాణాలు కంటికి కనపడవా అంటూ ఆ శాఖల అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. వివిధ పార్టీలు, ప్రజాసంఘాల వారు మున్సిపల్ పనితీరుపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని ఎందుకని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాల్సిన బాధ్యత లేదా అంటూ మండిపడ్డారు. పట్టణంలో శానిటేషన్, పందులు, కుక్కలు, దోమల స్వైర విహారంతో ప్రజలు తల్లడిల్లిపోతున్నారన్నారు. ఇక నుంచి మున్సిపాల్టీలో ఆయా శాఖల అధికారులు చిత్తశుద్దితో, అంకితభావంతో పనిచేయకపోయినా, ఫిర్యాదులు చోటుచేసుకున్నా కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని మున్సిపల్ స్పెషలాఫీసర్, కావలి ఆర్డీవో శీనానాయక్ ఆలస్యంగా మండిపడటం పట్ల మున్సిపల్ ఉద్యోగుల్లో చర్చనీయాంశమైంది. మూడేళ్ళ నుంచి స్పెషలాఫీసర్‌గా వున్న కావలి ఆర్డీవో శీనానాయక్ ఇప్పటి వరకు గాంధారి పాత్ర పోషిస్తూ ఉన్నపళంగా కళ్లకు గంతలు తీసి హెచ్చరికలు చేయడం పట్ల మున్సిపల్ ఉద్యోగుల్లో తీవ్రంగా చర్చిస్తున్నారు. ఈ చర్చ కలకలం రేకెత్తింది. ఇదిలావుంటే కావలిలో ఏకచత్రాధిపత్యంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి రెండు, మూడు రోజుల నుంచి జ్వరమంటూ ఇంట్లో వున్నారన్న విషయంపై పెద్దఎత్తున ఊహాగానాలు హల్‌చల్ చేస్తున్నాయి. అసలు కావలి మున్సిపాల్టీకి ఏమైందంటూ ఉద్యోగులు గుసగుస లాడుకుంటున్నారు.

## నేడు కోనలో సప్త వాహనాలపై నృసింహునికి రథసప్తమి సేవలు



**పెంచలకోన(రాపూరు),జనవరి 27 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి శనివారం రథసప్తమి పర్వదినం సందర్భంగా స్వామి వారికి సప్త వాహనాలపై సేవలు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,ఇఒ జనార్ధన్ రెడ్డిలు తెలిపారు. ఉదయం 4 గంటలకు స్వామి వారికి అభిషేకం, 6 గంటలకు సూర్యప్రభ వాహనసేవ, 8 గంటలకు శేషవాహన సేవ, 10 గంటలకు సింహవాహన సేవ, 12 గంటలకు బంగారు గరుడ సేవ, మద్యాహ్నం2 గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4 గంటలకు హనుమంత వాహన సేవ, 6 గంటలకు అశ్వవాహన సేవ, రాత్రి 8 గంటలకు చంధ్ర ప్రభ వాహనంపై స్వామి వారికి విశేష సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తునభక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి నిర్వహిస్తున్న సేవలను తిలకించి స్వామి వారి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఆర్డీవో, తహశీల్దార్లను సత్కరించిన ప్రజాసంఘాల నేతలు



కావలి, జనవరి 27 ప్రభాతవార్త కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్, తహశీల్దార్ కె.మాధవరెడ్డిలను శుక్రవారం వారివారి కార్యాలయాలలో దళిత, ప్రజా సంఘాల నేతలు దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘ నంగా సత్కరించారు. రిపబ్లిక్‌డే కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ మాధవరెడ్డిలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడంతో దళిత నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల నేత దాసరి బాలకృష్ణ మాట్లాడారు. విధి నిర్వహణలో కావలి ఆర్డీవో, తహశీల్దార్లు అత్యంత ప్రతిభ కనపర్చడంతో పాటు పేద, దళిత సమస్యల్ని పరిష్కరించేవారన్నారు. అంతేకాకుండా స్వచ్ఛంద సంస్థలకు సహకారం అందించేవారన్నారు. ఈ అధికారులు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌విడిఐఎస్ వెంకటేశ్వర్లు, రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, కెన్ బాలు, అంబేద్కర్ యువజన సమాఖ్యల నేతలు డి.వి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు

చేజర్ల,జనవరి 27 ప్రభాతవార్త చేజర్ల మండలం ఆధూరుపల్లిలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం విజిలెన్స్ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా దుకాణాలలోని స్టాక్ రిజిస్టర్లు స్టాకు బోర్డులను పరిశీలించారు. రికార్డులలో తేడాలు వుండటం వలనఅమ్మకాలను నిలుపుదల చేసినట్లు విజిలెన్స్ సిఐ పెంచల రెడ్డి పేర్కొన్నారు. రూ. 2,34,460 విలువ చేసే ఎరువులకుసంబంధించి బిల్లులు సక్రమంగా చూపకపోవడం వల్ల వాటి అమ్మకాలను నిలుపుదల చేస్తూ దుకాణాన్ని సీజ్ చేసినట్లువారు పేర్కొన్నారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మకూడదన్నారు. స్టాకు వివరాలను చూసించే నోటిసూ బోర్డులో దుకాణంలోని స్టాకు వివరాలు,వాటి ధరలను కనపరచాలని తెలిపారు. గోడైన్‌లలో వున్న నిల్వ, స్టాకు రిజిస్టార్‌నిల్వలకు, నోటీసు బోర్డులోని వివరాలకు సమానంగా వుండాలని సిఐ పేర్కొన్నారు. ఈ దాడులలో ఎఇ వెంకట రెడ్డి, చేజర్ల వ్యవసాయాధికారి వి. శశిధర్, తదితరులున్నారు.

## రంగనాయకుల గుడిలో ప్రదక్షణలు చేస్తున్న కోటంరెడ్డి



**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో వైసీపీ నేతలు పిచ్చి వేషాలు వేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. శుక్ర వారం నగరంలోని రంగనాయకుల దేవస్థానంలో కోటంరెడ్డి యువగళం విజయవంతం కావాలని, పాద యాత్ర సజావుగా సాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఆకు రౌడీలు ప్రాణాలకు తెగించే టీడీపీ సైన్యాన్ని ఏమీ చేయలేరన్నారు. త్వరలోనే తాను ప్రజాక్షేత్రంలోకి పార్టీ కార్యక్రమాలకు హాజరు అవుతానన్నారు. అమరావతి రైతుల కోసం. కార్మికులు, మహిళలు, విద్యార్థులకు న్యాయం జరగాలంటే చంద్రబాబునాయుడు అధికారంలోకి ఖచ్చితంగా రావాలన్నారు. రానున్న ఎన్ని కల్లో వైసీపీ డిపాజిట్లు గల్లంతు కావడం తథ్యమని కోటంరెడ్డి అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మనుషులను నరకడం, చంపడం, కార్లతో గుద్దించడం వంటి భయానక చేష్టలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో మండి పడ్డారు. కోటంరెడ్డి.సంధ్య, విజేతరెడ్డి, కువ్వారపు.బాలాజీ, ఆకుల. హనుమంతు, కప్పిర.రేవతి, మన్నెం.పెంచలనాయుడు, పిఆర్‌వి.మురళి, పసుపులేటి.మల్లిఖార్జున్, వెంకయ్యయాదవ్, ఇక్బాల్, రియాజ్, బ్రహ్మంగుప్తా, మీదురి.ప్రశాంత్, నాగేంద్ర, కమ్మ.కళ్యాణి, జహీర్ పుట్టా.అజయ్‌రెడ్డి, మామిడాల.మధు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర ద్విగిజయం కావాలని టిడిపి పూజలు



**పొదలకూరు జనవరి 27 ప్రభాతవార్త** యువ గళం పేరిట 4 వందల రోజుల సుదీర్ఘ పాదయాత్రకు బయలు దేరిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ద్విగిజయం కావాలని మండల తెలుగుదేశం నాయకులు ,పట్ ్టణ అద్యక్షులు మల్లికార్జుననాయుడు ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పట్టణంలోని శ్రీనివాసా లేవుట్లో వెలసియున్న శ్రీగోదా సమేత శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం 101 టెంకాయాలు కొట్టి స్వామి వారిఆశీస్సులకై పూజలు నిర్వహించారు. ఇందులో నారా లోకేష్ పేరుమీద వేదపండితులు చేత ఆశీర్వచనాలు చేయించారు.ఈ సందర్భంగా మండల టిడిపి అద్యక్షులు తలచిరు మస్తాన్బాబు,పట్టణ అద్యక్షులు బుద్దలూరు మల్లికార్జునాయుడు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సందీప్, మాట్లాడుతు యువత భవిత ఆడబిడ్డల రక్షణ ,అవ్వాతాత ల బాగోగుల కోసం దగా పడ్డా వివిధ వర్గాలకు తోడకై తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కదం తోక్కారని అన్నారు.అన్ని ప్రాంతాలలోను కాలినడకన తిరిగి క్షేత్రస్దాయి పరిస్థితులను కళ్లారా చూసేందుకు ఆయన పయనం అవుతున్నారని అన్నారు.రాష్టంలో ఇప్పటి వరకు ఏ నేత తిరగనంత స్దాయిలో ఆంధ్రప్రదేశ్ను ఏకంగా 4 వేల కిలోమీటర్ల మేర పాదయా త్రకు శ్రీకారం చుట్టడం ఎంతో గర్వించ దగ్గ విషయమని యాత్ర దిగ్విజయం చేసుకోవాల్సిన బాద్యత అందరిపై ఉందని న్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బక్కయ్య నా యుడు,రామజోగినాయుడు, పులిపాటి వెంకటేశ్వర్లునాయుడు,బోగోలు బాస్కర్రెడ్డి, ఆర్యవైశ్యనేత చెంచ య్య, పొట్టి ్ట సుధాకర్,పిన్నం నేని ప్రభాకర్, ఆదాల సుగుణ,ఆదాల మురళీ, కండే సురేష్యాదవ్,మైనారీ ్ట నాయకులు జమీర్, నవీన్,దేగా హరినారాయణ, రామలింగయ్యానాయుడు తదితరులు పాల్గోన్నారు.

## బిసికాలనీకి రహదారి వేయండి

**ఉదయగిరి జనవరి 27ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని బిసి కాలనీలో కొన్ని ఇండ్లకు గత 25 సంవత్సరాలుగా రహదారి లేకపోవడం రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని స్దానిక నివాసి వెంకటరమణఆందోళన వ్యక్త పరచారు. రాజకీయంగా ప్రభుత్వ పరంగా అధికారులుగానినాయకులుగాని ఇన్ని సంవత్సరాలుగా మా బాధను పట్టించుకోవడం లేదనిఅధికారుల దృష్టికి అర్జీల రూపంలో ఎన్ని సార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు.ఇకనైనా అధికారులు స్పందించి రహదారి వేయాలని కోరారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త** 74 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్చేతుల మీదుగా అవార్డు అందుకున్న తహసిల్దారు కార్యాలయం ఎఎస్ఒ రాంమోహన్,సర్వేయర్ రమేష్ గౌడ్ , కంప్యూటర్ ఆపరేటర్ పావనిని తహసిల్దారు పద్మజా,రెవిన్యూ సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా తహసిల్దారు మాట్లాడుతు రెవిన్యూ అధికారులందరు అవార్డులు అందుకోవాలని ఆమె కోరారు.ఈకార్యక్రమంలో పలువురు రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## యువగళం విజయవంతం కావాలని పూజలు



**అల్లూరు, జనవరి 27 ప్రభాతవార్త** అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్బాబు చేపట్టిన యువగళం కార్యక్రమం విజయవంతం కావాలని శుక్రవారం అల్లూరు గ్రామదేవత పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా ఆలయం వద్ద టిడిపి శ్రేణులు 101 కొబ్బరికాయలు కొట్టి యువగళం విజయవంతం కావాలని పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద గిరిధర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్బాబు నిర్వహిస్తున్న యువగళం కార్యక్రమానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా 400 రోజుల పాటు నిర్వహించే 4000 కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతం కావాలని అమ్మవారి దేవస్థానంలో పూజలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో బుర్లా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, అరగల రమణయ్య, చెంతాటి రాజశేఖర్బాబు, కావలి జగన్మోహన్రావు, అంబటి రాజేంద్ర, బండా అజయ్, రామిశెట్టి కృష్ణచైతన్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విలక్షణ సీనియర్ సినీ నటి జమున మరణం తీరని లోటు

కావలి,జనవరి 27 ప్రభాతవార్త విలక్షణ సీనియర్ సినీ నటి, అపర సత్యభామ జమున మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు అని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో ఆమె అంత్యక్రియలు జరపకపోవడం ఎంతో బాధాకరమని తెలిపారు. 86 సంవత్సరాల విలక్షణ నటి జమున తెల్లవారుజామున అనారోగ్య కారణాల వల్ల చనిపోవడం చలనచిత్ర రంగానికి భర్తీ చేయలేని లోటు అని తెలిపారు. పౌరాణిక, సాంఘిక, జానపద చిత్రాలలో జమున నటించి ప్రతిభను చాటిచెప్పారన్నారు. మహానటి సావిత్రి అనుయాయురాలుగా తెలుగు ప్రేక్షకులను అలరించిన జమున రాజకీయాల్లో కూడా రాణించారన్నారు. రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలుగా ఆమె సేవలందించారన్నారు. తెలంగాణా రాష్టం ఆమెకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించకపోవడం పట్ల స్త్రీల పట్ల వివక్షత కొట్టొచ్చినట్లు కనపడిందని తెలిపారు. కొడుకు అమెరికాలో వున్నందున ఆమె కూతురు స్రవింతి ఆధునిక యువతిగా తల్లికి అంత్యక్రియలు నిర్వహించడం అభినందనీయం, స్ఫూర్తిదాయకమని తెలిపారు. సినీ నటి జమున మృతికి ఘన నివాళులర్పిస్తూ కుటుంబానికి సంతాపం తెలిపారు.

## హత్యా ప్రయత్నం కేసులో నిందితునికి 5 సంవత్సరాల శిక్ష

తోటపల్లిగూడూరు, జనవరి 27, ప్రభాతవార్త: తోటపల్లి గూడూరు గణేష్నగర్కు చెందిన కొండూరు వెంకటరమణ మోహనయ్య 2018 ఆగస్టు 16న పోకపూడి శివకృష్ణపై కూరగాయలు కోసే కత్తితో దాడి చేసి హత్యాప్రయత్నం కేసులో విచారించిన నెల్లూరు ఏఎస్జె కోర్టు న్యాయమూర్తి బి.లక్ష్మీనారాయణ శుక్రవారం తీర్పు చెప్పి శిక్ష ఖరారు చేశారు. నిందితునికి 5 సంవత్సరాల కఠిన శిక్షతో పాటు రూ.5వేల అపరాధ రుసుము చెల్లించాలని తన తీర్పులో వెల్లడించారు. ఈ కేసును వాదించడంలో ప్రతిభ చూపిన ఏపీపీ నీరజ, అప్పటి ఎస్ఐ శివకృష్ణారెడ్డి, ప్రస్తుత ఎస్ఐ కె.ఇంద్రసేనారెడ్డిని కృష్ణపట్నం సీఐ కె.వేమారెడ్డి ప్రశంసించారు.

# లోకేష్ పాదయాత్ర ప్రశాంతంగా సాగాలని దేశం శ్రేణులు పూజలు



**తోటపల్లిగూడూరు, జనవరి 27, ప్రభాతవార్త:** లోకేష్ పాదయాత్ర ప్రశాంతంగా సాగాలని దేశం శ్రేణులు పూజలు నిర్వహించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత యువగళం ద్వారా చైతన్యం చేసే క్రమంలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా కుప్పం నుంచి 400 రోజులు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర క్రమంలో తోటపల్లి గూడూరు టీడీపీ శ్రేణులు మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నేత మాజీ జాఫర్ సాహెబ్, కెనాల్ సాగునీటి సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచు మద్దిన గోపాల్ నాయుడు నేతృత్వంలో సౌత్ ఆములూరులోని శక్తి మాత శ్రీ ఆములూరమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు 101 టెంకాయలు భక్తిశ్రద్ధలతో కొట్టి శక్తిమాతను ప్రార్థించారు. పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్రెడ్డి మాట్లాడుతూ లోకేష్ తలపెట్టిన పాదయాత్ర లోకకళ్యాణంగా మారనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడే క్రమంలో యువతను చైతన్యపరిచేందుకు పాదయాత్ర చేయడాన్ని స్వాగతించారు.తన తాత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తి, తండ్రి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనా దక్షత రెండు తోడై పాదయాత్ర దిగ్విజయంగా దైవ ఆశీస్సులతో నెరవేరాలని ఆకాంక్షించారు. తిరుపతి పార్లమెంటు కార్యదర్శి, దళిత నేత ఎంపీటీసీ కొణతం రఘుబాబు మాట్లాడుతూ లోకేష్ తలపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని, రాష్ట్రంలోని దేశం శ్రేణులు ఆయనకు అండగా ఉన్నారని గతంలో ఎవరూ తలపెట్టని విధంగా పాదయాత్ర నిర్వహించడం రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని పేర్కొన్నారు. దేవాలయానికి పార్టీ అధ్యక్షుని పిలుపుతో మండలం నుంచి అధిక సంఖ్యలో నేతలు, కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం నేతలు కామిరెడ్డి చినబాబిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ అబూబకర్, మాజీ సర్పంచు ఊటుకూరు శ్రీనివాసులు, ఆత్మకూరు ఠాగూర్, బత్తల వెంకటరమణయ్య, వాణిజ్య విభాగం నేత నెల్లిపూడి సుధాకర్, మాజీ సర్పంచు తోవగుంట శివయ్య, పోతన కిషోర్, చింతా సీతారామయ్య, మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య, ఇసకపాళెం సర్పంచు ఇంగిలాల చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టమని పవన్కళ్యాణ్ను కోరిన ఏఐఎస్ఎం




నెల్లూరుటౌన్, జనవరి 27, ప్రభాతవార్త: విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దృష్టి పెట్టాలని తాను జనసేన పార్టీ అధినేత పవన్కళ్యాణ్ను కలిసి కోరానని ఆల్ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ (ఏఐఎస్ఎ) విద్యార్థి సంఘం నెల్లూరు, తిరుపతి జిల్లాల కార్యదర్శి, రాష్ట్ర నాయకులు సర్దార్ షఫీ హారున్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన నెల్లూరు నగరంలోని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్కళ్యాణ్ను కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించామన్నారు. పవన్కళ్యాణ్ సానుకూలంగా స్పందించారన్నారు. ఎల్కేజీ నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల శక్తికి, అవసరానికి మించిన బుక్స్ మోస్తున్నారంటూ మంగళగిరిలో వినతిపత్రం అందజేశారని చెప్పారు. పుస్తకాల బరువుతో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సాంకేతిక పరిశోధకులు, ప్రొఫెసర్ ఎస్, పాల్ బుక్స్పై అధ్యయనం చేసి పరిధికి మించిన బుక్స్ విద్యార్థికి చాలా ప్రమాదం అనే విషయాన్ని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనం 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 150 గ్రాములు భోజనం ఇస్తున్నారు. ఉన్నత తరగతి విద్యార్థులకు ఆ భోజనం సరిపోవడంలేదని, ఉన్నత తరగతి విద్యార్థులైన 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 250 గ్రాముల భోజనం కనీసం ఇచ్చినట్లయితే వారికి సరిపోతుందన్నారు. మెనూలో కరివేపాకు అన్నం, పొంగలి అన్నం, పులిహోర లాంటి వాటి వలన విద్యార్థులు తినలేక అర్థ ఆకలితో అలమటిస్తున్నారని చెప్పారు. కూరగాయలతో విద్యార్థులు పౌష్టికాహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా పలు సమస్యలను పవన్కళ్యాణ్కు వివరించి ప్రభుత్వం మీద ఒత్తిడితో సమస్యలను పరిష్కరించమని తాను విజ్ఞప్తి చేశానన్నారు. పవన్కళ్యాణ్ వెంటనే స్పందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాక్షేత్రంలో విష్ణువర్ధన్రెడ్డి



అల్లూరు, జనవరి 27 ప్రభాతవార్త మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్రెడ్డి విష్ణు శంఖారావం అనే కార్యక్రమాన్ని శుక్రవారం పడమరగోగులపల్లిలో నిర్వహించారు.విష్ణు శంఖారావం కార్యక్రమంలో రెండో రోజు గోగులపల్లి గ్రామ ప్రజలు ఆయనకు అపూర్వస్వాగతం పలికారు. మేళతాళాలతో పూలవర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్రెడ్డి మాట్లాడుతూ 40 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితంలో 2024లో జరిగే ఎన్నికలలో పోటీ చేయాలనే ఉద్దేశంతో ప్రజల వద్దకు వచ్చానని తెలిపారు. ఇదే చివరిసారి ఎన్నికలు కావచ్చునని నన్ను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరాజు బాలకృష్ణరాజు,ఆంజనేయులు, యారాసి మురళి, యర్రటపల్లి శేఖర్రెడ్డి, పురిణి మస్తాన్రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి అభిమానులు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# తహసిల్దారుకు ఘన సన్మానం



ఉదయగిరి జనవరి 27 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని స్దానిక తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డిని ప్రజానాయకులు సన్మానించారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ చక్రధర్బాబు నుండి అవార్డు ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహితకు శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి వైసిపి నాయకులు కల్లూరి కృష్ణారెడ్డి,రమణయ్య శాలువా పూలమాలలతో సన్మానించారు.

# జోబులు నింపుతున్న నాడు నేడు పనులు





**వరికుంటపాడు జనవరి 27 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు పనులలో అందినకాడికి దొచుకోవడమే తప్ప ఎక్కడా కూడా భావి తరాల బిడ్డల సంరక్షణ కోసం చేసినట్లు లేదు ,అధికారం చేతుల్లో ఉందనో ,లేక ఎమ్మేల్యే అండ ఉందనో ధీమానో మరి ధీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనే తెలియదో కానీ ప్రధానోపాధ్యాయులను,ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఒక ఆట ఆడుకుంటూ చేసే పనీ తక్కువ ,బిల్లులు మాత్రం లక్షలు పెట్టుకుంట్టు యాజమాన్య కమీటీ అధ్యక్షులు దోపిడికి పాల్పడుతూ,జోబులు నింపుకుం టున్నారు,బిల్లులు ఇవ్వకపోతే అధికారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామములోని ఉన్నత పాఠశాల లో సుమారు కోటి రూపాయలతో చేపట్టిన నాడు నేడు పనులలో భారీ అక్రమాలకు చోటుచేసుకున్నట్లు ఆ గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.నాసిరకం ఇటుకలు, నాసిరకం ఇసుక,తక్కువ రేటు గల విద్యుత సామాగ్రిని ఉపయోగించేంకు ప్రధానోపాధ్యాయు లు ,ఇంజనీరింగ్ అసిసె ంట్లు ఒప్పుకోలేదని ఆ అదికారులను చైర్మన్ తన రాజకీయ పలుకుబడితో ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేకర్ రెడ్డి ద్వారా వత్తిడి తీసుకురావడంతో పాటు ,27 వేల రూపాయల బిల్లుకు 70 వేలు బిల్లు చెల్లించాలనీ ,అలా చేయక పోతే మీరు ఉద్యోగం ఎలా చేస్తారో చూద్దాం అంటూ సంబందిత అధికారులపై విరుచుకుపడగా,ఆ అదికారులు ,జిల్లా అధికారులకు విన్నవించుకోవ డంతో పాటు ,మెడికల్ సెలవు సైతం పెట్టడం విశేషం..అలాగే మండలంలో టిడిపి కి కంచూకోట అయిన ఒక గ్రామంలో ఒక బడా నేత ప్రధానోపాధ్యాదుపై తన అధికార జూలాన్ని ప్రదర్శిస్తూ నేను చెప్పినట్లు వినక పోతే సెలవు పెట్టి వెళ్ళిపో అంటూ హూకుం జారీ చేయడం వారీ అవీనీతినీ ఎండగట్టవచ్చు .అధికారం ఉంటే తాము చెప్పిందే వేదంగా భావించి పని చేయాలా లేక ప్రభుత్వ ఆశాయాలను ప్రజలకు అందించానే అయోమయంలో ఉద్యోగులు కొట్టుమిట్టాడుతు న్నారు.ఏది ఏమైన అధికార పార్టీ నేతలకు తలోగ్గి ఉద్యోగులు తమ ఉద్యోగాన్ని పోగోట్టుకోవాలా లేక భావి తరాల అభ్యున్నతి కోసం కృషి చేయాలో అనే అయోమయ పరిస్తితిలో అధికారగణం కోట్టు మిట్టాడుతుంది. జిల్లా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలనీ స్థానికులు కోరుతున్నారు.

**పనులకు పుల్స్టాఫ్ :** మండలంలో రెండవ విడత నాడు నేడు పనులకు నిధులు లేమి తో పుల్ స్టాఫ్ పడినట్లేనా...నిధులు ఎప్పుడు వస్థాయో ..తిరిగి పనులు ప్రారంభం ఆవుతాయో లేదని విషయ ం ప్రశార్ధకంగా మారింది.చేపట్టిన పనులు మధ్యలో అర్ధాంతరంగా ఆగిపోతాయోనని ఉపాధ్యాయులు ఆందోళనకు గురైవుతున్నారు,అరకొరగా పనులు సాగడం,పాఠశాలలో తరగతులు నిర్వహనకు సైతం ఇబ్బందులు పడుతుంటే ,ఆ పనులు ఆగిపోవడంతో ఏమి చేయాలో అర్ధం కాని పరిస్థితి నెలకొంది ,అటు ప్రభుత్వంమే ఇచ్చిన సిమెంటు గడ్డలు కడుతుంటే,ఇసుక పిల్లలు ఆడుకొవడంతో నేలపాలు అవుతుంది...పనులు తిరిగి ప్రారంభం అయ్యోనా లేక పుల్స్టాఫ్ పడినట్లే నా తెలియాల్సి వుంది ....

# చైతన్య జ్యోతి ఆధ్వర్యంలో ఉచిత హెచ్ఐవి పరీక్షలు

నెల్లూరుటౌన్, జనవరి 27, ప్రభాతవార్త: చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో నెల్లూరు అర్భన్ పరిధిలోని జనార్ధన్రెడ్డి కాలనీలో శుక్రవారం ఉచిత హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు.

హెచ్ఐవి ఎయిడ్స్పై అవగాహన కల్పించి వారి అంగీకారంతో పరీక్షలు చేశారు. 24 మందికి పరీక్షలు చేసి వారి స్థితిని తెలిపారు. పరీక్షలు చేయించుకున్న వారికి హెచ్ఐవి, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం హెచ్ఐవవి అవగాహన కల్పించే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్జెండర్, సీబీవో అధ్యక్షులు అలేఖ్యమ్మ, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ జి.శుభకిరణ్, ఏఎనం అనురాధ, అవుట్రీచ్ వర్కర్స్ మున్వర్ సుల్తాన్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



## యువగళం విజయవంతానికై సాయినాధునికి ప్రత్యేక పూజలు



**బిట్రగుంట, జనవరి 27 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేటలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా జరగాలని టిడిపి నేతలు ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, నేతలు ఎల్.మాధవరావు, యం.రంగారావు, మస్తాన్‌నాయుడు, కె.మోహన్‌రావు, ధన్యాసి శ్రీధర్, యర్రం వెంకటేశ్వరరెడ్డి, కత్తుల నరసింహారావు, రాజేష్, యం.భాస్కర్, క్రాంతి, రవి, మనోహర్‌లు పాల్గొన్నారు.

## అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం



**బిట్రగుంట, జనవరి 27 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బిట్రగుంట రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్ నందు శుక్రవారం అంతర్‌రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్ర, తెలంగాణా, చెన్నై, కర్ణాటక రాష్ట్రాల నుంచి 24 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో తహశీల్దార్‌తో పాటు రోమన్ క్యాథలిక్ మిషనరీ చర్చి ఫాదర్ రెవ.బి.పాల్, వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజు, బోగిరి ప్రభాకర్, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు లల్లూ థామస్, బంతోని, యజ్ఞాని, నిర్వాహకులు మేకల కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను బడి మాన్పిస్తే వారి భవిత దెబ్బతింటుంది

**జలదంకి, జనవరి27, ప్రభాతవార్త:** ఆడబిడ్డలను బాగా చదివించి వారి జీవితాలలో వెలుగులు నింపాలి అంతేకాని బడులు మాన్పించి కోలాటాలకు పంపిస్తే తల్లిదండ్రులే వారి భవిషత్‌ను అందకారంలోకి నెట్టినవారవుతారని ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి అన్నారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక గిరిజనకాలనీలో శుక్రవారం ఐ.సి.డి.ఎస్, ఆరోగ్యశాఖవారి ఆద్వర్యంలో బాలికల విద్య, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు ఆడపిల్ల విద్యావంతురాలైతే అంతకు మించిన ఆస్తివుండదని చెప్పారు. విద్యయొక్క ఆవశ్యకతను గుర్తెరగాలని సూచించారు. అలాగే బాల్యవివాహాలు చట్టరీత్యానేరం వాటివలన అనర్దాలు కలుగుతాయి కావున వాటిని ప్రోత్స హించరాదని ఉద్భోదించారు. ఎవరైన ఆవిహాల ఊసెత్తితే గుర్తించి తమకు సమాచారమివ్వాలని పిలుపునిచ్చారు. ఈకాలనీలో పిల్లల్ని కోలాటాలకోసం ఇతర ప్రాంతాలకు పంపుతున్నారన్న సమాచారం మాకుంది అలాచేయొద్దు దానివల్ల పలు సమస్యలు ఎదురవుతాయి కావున చైతన్యవంతం కావాలని చెప్పారు. కాలనీలో బాల్యవివాహానికి సిద్దపడ్డ ఒకుటుంబ నివాసానికి వెళ్ళి పెద్దలకు పిల్లలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఇన్‌చార్చ్ సూపర్‌వైజర్ అరుణ, అంగన్‌వాడి కార్యకర్త శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## మందులు వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** మందులు వాడుకునే రోగులు క్రమం తప్పకుండా వాడుకోవాలే తప్ప నిర్లక్ష్యం చూపితే ప్రమాదమని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు సచివాలయం-2 పరిధిలో ఫ్యామిలీ డాక్టర్ ఫిజిషియన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రోగుల ఇంటికే వెళ్లి వారు వాడుతున్న మందుల వివరాలు నిశితంగా పరిశీలించి వారికి ధైర్యం చెప్పడమే కాకుండా పలు సూచనలు తెలియజేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని రోగులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## బూస్టర్ డోసును సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** కోవూరు మండలంలో కరోనా వ్యాక్సినేషన్ రెండు డోసులు వేసుకున్న వారు తప్పనిసరిగా బూస్టర్ డోసు వేసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న బూస్టర్ డోసు వ్యాక్సినేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూస్టర్ డోసు వేసుకోవడం వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని, తప్పనిసరిగా వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## గీతామయి ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**నెల్లూరుటౌన్, జనవరి 27, ప్రభాతవార్త:** పేరుకు పేదలైనా వారి కోరికలు మాత్రం చాలా చిన్నవిగా ఉంటాయని కేంద్ర ప్రభుత్వ సంఒగీత నాటక అకాడమీ సభ్యురాలు, సంగీత నాట్యగురువు లయన్ డాక్టర్ ఎస్.పి.భారతి పేర్కొన్నారు. పినాకినీ యూత్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరు బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధ వయస్సులో తమ పిల్లలు తమ దగ్గరే ఉండాలని ఆశపడతారు. పిల్లల పలకరిఇంపు కోసం వృద్ధ తల్లిదండ్రులు పరితపించిపోతుంటారని తెలిపారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులకు నిజమైన ఆస్తి వాళ్ల పిల్లలే అని అటువంటి పిల్లలే పెరిగి పెద్దవారై అదే తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల్లో వదిలేయడం ఎంతో బాధాకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి వృద్ధ తల్లిదండ్రులను ప్రేమగా చూసుకోవాలని కోరారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్‌రాజు, తమ్మినేనిపాడు, సుదర్శనరావు, నంద కృష్ణాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులు రాజ్యాధికారం సాధించాలి



**సైదాపురం, జనవరి 27, ప్రభాతవార్త:** బహుజనులు అంతా ఒకటై రాజ్యాధికారం సాధించాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీస్ యునైటెడ్ ఫారం జాతీయ అధ్యక్షుడు డేగా రవిరాఘవేంద్ర పిలుపునిచ్చారు. బహుజనులు ఒక్కటిగా ఉండాలనే ఉద్దేశంతో ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ యునైటెడ్ ఫారం ఆధ్వర్యంలో గురువారం గూడూరులో ప్రారంభమైన బహుజనుల చైతన్య రథయాత్ర శుక్రవారం సైదాపురం మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జాతీయ అధ్యక్షులు డేగా రవిరాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర కులాల్లోని పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి వారి సమస్యలను పరిష్కరిస్తూ సామూహిక హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. మన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి మన బతుకుల్లో వెలుగులు నింపిన బహుజన మహనీయులు మహాత్మా జ్యోతిరావ్ పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్, మన్యవర్ కాన్షీరాయ్, అబ్దుల్‌కలాంఅజాద్, బాబూ జగజ్జీవన్‌రావు, కొమరం భీమ్ లాంటి మహోన్నత వ్యక్తుల గూర్చి ప్రజలకు తెలియజేయడం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో బహుజనులు ముందుకు సాగాలనే లక్ష్యంతో ఈ చైతన్య రథయాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేగూరు విజయకుమార్, మండల కమిటీ సభ్యులు పొట్టేళ్ల ప్రభాకర్, మణి, కుమారి, మస్తాన్, వెంకటేశ్వర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు ఎన్ఆర్ఐల సంఘీభావం



**కందుకూరు, జనవరి27, ప్రభాతవార్త:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఎన్ఆర్ఐలు సంఘీభావం ప్రకటించారు. ఆయనతోకలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం కుప్పంలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన లోకేష్‌ను కలిసి శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. స్వామివారి కృప వల్ల పాదయాత్ర విజయవంతం కావాలని సతీష్ వేమన ఆకాంక్షించారు. లోకేష్‌కు ఎల్లవేళలా వెన్నుదన్నుగా నిలుస్తామని చెప్పారు. లోకేష్‌ను కలిసిన టిడిపి నేతలు. లోకేష్ పాదయాత్ర సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్, కంచర్ల సుధాకర్, కంచర్ల శ్రీకాంత్, శాసనసభ్యులు డోలా బాలాంజనేయులు, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు మాజీ శాసనసభ్యులు పోతలరామారావు, దివి శివరాం, ఆ పార్టీ కందుకూరు నాయకులు జి.మోషే, ఎస్‌కె రఫీ, దామచర్ల సత్యతో పాటు పలువురు ఎన్ఆర్ఐలు హాజరైయ్యారు.

## పాదయాత్ర విజయవంతం కోసం మహిళలు ప్రత్యేక పూజలు



**ఉలవపాడు, జనవరి27, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉలవపాడులోని ఎస్సీ కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం వద్ద తెలుగుదేశం మహిళలు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయం కావాలని పూజలు నిర్వహించారు. అక్కడ లోకేష్ ఫ్లేక్సీలు పెట్టి పాలాభిషేకం చేశారు. వైసీపీప్రభుత ్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలపై దౌర్జన్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. దళితుల భూములు ఆక్రమించి వైసీపీ నేతలు అనుభవిస్తున్నారని విమర్శించారు. నిత్యావసర ధరలు, విద్యుత్, గ్యాస్ ధరలు పెంచి మద్యతరగతి ప్రజలను రోడ్డున పడేశారని పేర్కొన్నారు. ప్రజల కోసం లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని వారు ప్రత్యేక పూజలు చేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దార్ల యలమందమ్మ, తెలుగు మహిళా అధ్యక్షురాలు సన్నిబోయిన ప్రభావతి, బెల్లంకొండ సుబ్బరత్తమ్మ, కోటేశ్వరి, పరిమళ, లక్ష్మీకాంతం, తెలుగు యువత నాయకులు మాల్యాద్రి, రావినూతల కనకారావు, వెలిచర్ల హరికృష్ణ, దాసరి సుబ్బారావు, వెలిచర్ల శ్రీనివాసులు తదితరులు హాజరైయ్యారు.

## కుష్ఠువ్యాధి గ్రస్తులను గుర్తించాలి

**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం:** జిల్లాలో గతంలో ఎల్సీడిసీ కార్యక్రమంలో మిగిలిపోయిన అనుమానిత కేసులను గుర్తించి పూర్తి చేయాలని జిల్లా కుష్ఠువ్యాధి, ఎయిడ్స్, టీబి అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఆ కార్యాలయంలో వెంకటప్రసాద్ సంబంధిత సిబ్బంది, వివిధ సెక్టార్లకు సంబంధించిన డీపిఎంఓలను వారి పనితీరుపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈనెల 30వ తారీఖు నుండి జరగనున్న స్పర్శ కార్యక్రమాన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలోనూ, గ్రామస్థాయిలోనూ నిర్వహించి విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే కుష్ఠువ్యాధిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రారంభ ధశలోనే గుర్తించిండని, గుర్తించడానికి కృషి చేయాలని ఆయన వారిని ఆదేశించారు. స్పర్శ కార్యక్రమం ఫిబ్రవరి 31 వరకు జరుగుతుందని, ఆ కార్యక్రమంలో ప్రజలకు మూఢ నమ్మకాలను, అపోహలను, అనుమానాలను తొలగించేలా వారికి అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ పవిత్ర, డాక్టర్ కనకాద్రి, డాక్టర్ నరసింహులు, పిఎంఒ మల్లమ్మ, డిపిఎంవోలు, ఏపిఎంఒలు పాల్గొన్నారు.

## నేడు యువగళానికి మద్దతుగా కుప్పం తరలివెళ్తున్న మైనార్టీ నేతలు



**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం:** జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలు పడిన కష్టాలను తెలుసుకునేందుక తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు నెల్లూరు నగరం నుంచి టీడీపీ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ జాఫర్ షరీఫ్, టీడీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మొయినుద్దీన్ ఆధ్వర్యంలో కుప్పం వెళ్తున్నామని వారు వెల్లడించారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి ఆదేశాల మేరకు కుప్పం వెళ్తున్నామని విలేఖరుల సమావేశంలో వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాదయాత్రలో ప్రజలకు లోకేష్ చేరువవుతూ వారి కష్టాలను తెలుసుకుని అధికారంలోకి వస్తానే ఆ సమస్యలన్నింటినీ తీర్చేందుకే పాదయాత్రన్నారు. మైనార్టీల నుంచి లోకేష్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. దాదాపు ఆ పాదయాత్రలో 200 ముస్లింలు పాల్గొంటారన్నారు. ఏపీ రాజకీయాల్లో యువగళం నూతన అధ్యాయానికి నాంది పలకనుందన్నారు. ఈ సమావేశంలో ఇగ్బాల్, అస్లాం, జాఫర్, సుభాన్, నౌషాద్, ఉస్మాన్, తాజు, రఫీ, షాజహాన్, జాఫర్‌అమీన్, రబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలో పంచాయతీ కాలువ



**కోవూరు, జనవరి 27ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ గ్రామంలో పంచాయతీ కాలువను పూర్తిగా చదును చేసి అందులో దుకాణాలు నిర్మాణం చేసేందుకు ఓ వ్యక్తి చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో నుడా ఆధ్వర్యంలో 50 లక్షల వ్యయంతో కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పనులు కూడా పూర్తిచేశారు. ప్రస్తుతం ఈ ప్రాంతం ఆక్రమణకు గురైతే మురికి కాలువ నీరు ఎటూ పోయేందుకు వీలు లేదు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పదించిన కాలువలో చేపట్టనున్న అక్రమ నిర్మాణానికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శివకుమార్‌ను ప్రాతవార్త వివరణ కోరగా.. ఎట్టి పరిస్థితుల్లో అక్రమ నిర్మాణానికి అంగీకరించేది లేదని,

# ప్రభుత్వ వైఫల్యాలను గడప గడపకు వివరిస్తాం

**నెల్లూరు, జనవరి27 ప్రభాతవార్త-విద ్య:** ప్రభుత్వ వైఫల్యాలను గడపగడవపకు వివరించేందుకు , స్థానికంగా ఉన్న జనసేన నాయకులను మరింతం బలోపేతం చేసేందుకు నూతన కార్యక్రమాన్ని చేపట్టామని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక 33వ విడిజన్ నాయకుడు రాజా ఇంటి నుండి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు రాష్ట్రంలో రాక్షసపాలన యద్దేచ్ఛగా సాగుతుందన్నారు. అన్నీ వర్గాల ప్రజలు, నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. అవహోనలేని పాలనతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ప్రజలపై రోజుకో భారాన్ని మెపుతున్నారన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశానంటుతున్నాయని, నూతన పన్ను విధానాలతో ప్రజలు నానా ఇబ్బందులకు పడుతున్నారన్నారు. ఉద్యోగులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వలేని ప్రభుత్వం ప్రజలపై అధరపు భారాలను మెపటం దారుణమన్నారు.




విద్యా వ్యవస్థలను నాశనం చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిచిన జగన్‌మెహన్‌రెడ్డి ప్రస్తుతం అత్యధిక ప్రజల చీత్కారాలకు గురి అవుతున్నారనాన్నరు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టి ప్రజలకు వాటిపై అవగాహన కల్పించేందుకు తాము గడప గడపకు తిరిగే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అలాగే స్థానికంగా ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తల ఇండ్లకు వెళ్లి వారి బందువులు, ఇంటి పరిసర ప్రాంతాలోని ప్రజల మద్దతును కూడగట్టడమే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. వైకాపాకు సరైన గుణపాఠం చెప్పగల ఒకే ఒక నాయుకుడు తమ అధినేత పవన్‌కళ్యాణ్ మాత్రమేనని స్పష్టంచేశారు. స్థానికంగా ఉన్న నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని, అప్పటికి పరిష్కారం కాకపోతే పోరాటాలు చేయ్యాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషిచేయ్యాలన్నారు. అనంతరం 33వ డివిజన్‌లో జనసేన కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నిరాజా, కంతర్‌భాయ్, ప్రసన్న, అమీన్, ప్రశాంత్‌గౌడ్, ఇంతియాజ్, రోజా తదితరులు పాల్గొన్నారు.













## వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండాలి



**కావలి రూరల్, జనవరి 27 ప్రభాతవార్త** వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుండి వారి సమస్యలు వెంటనే తీర్చేందుకు కృషి చేయాలని కావలి 33వ వార్డు మాజీ కౌన్సిలర్, ఆ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తెలిపారు. కావలి ఎవిఎస్ కళ్యాణమండపంలో శుక్రవారం అమరా ఆధ్వర్యంలో వార్డు వాలంటీర్లు, వైసిపి ముఖ్యనేతలు, నూతనంగా ఎన్నుకోబడిన కన్వీనర్లు, గృహ సారధులతో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా మాట్లాడుతూ వార్డులోని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఎవరికైనా ఏదైనా సమస్య వల్ల అందనట్లయితే నా దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి తెలియజేసి అందే విధంగా చర్యలుచేపట్టడం జరుగుతుందని తెలిపారు. 32వ వార్డును ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మనమంతా జవాబుదారితనంగా పనిచేసి ప్రజలు మన్ననలు పొందాలని తెలియజేశారు. వార్డు వాలంటీర్లు, వైసిపి ముఖ్యనేతలు, కన్వీనర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## యువగళం కార్యక్రమంలో దినేష్‌రెడ్డి

**కోవూరు,జనవరి 27ప్రభాతవార్త :** మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు కుప్పం నియోజకవర్గంలో శుక్రవారం ప్రారంభించిన యువగళం పాదయాత్రకు కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తన సంఘీభావాన్ని తెలియజేయడమే కాకుండా లోకేష్‌బాబుతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యువగళం పాదయాత్రకు ఊహించని స్థాయిలో నేతలు, కార్యకర్తలు హాజరు కావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చయేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ అధికార ప్రతినిధి కృష్ణచైతన్య, తదితరులు ఉన్నారు.

## యువగళం విజయవంతం కావాలని అఖండ జ్యోతిని వెలిగించిన ధర్మవరం



**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి నారా.లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు శుక్రవారం నగరంలోని మూలస్థానేశ్వర ఆలయంలో అఖండ జ్యోతిని వెలిగించారు. అలాగే ఏలీమ చర్చి, దర్గామిట్టలో ఉన్న బారాషాహిద్ దర్గాలలో సుబ్బారావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పులు, మాదకద్రవ్యాలు, రైతు ఆత్మహత్యలు, రాష్ట్రం నుంచి వలసలు పోవటంలో ఈ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కూడా లేకుండాపోయిందన్నారు. కాపాడాల్సిన వారే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని, బాధిత ప్రజల పక్షాన పోరాడేందుకు లోకేష్ యువగళం పాదయాత్రను చేపట్టారన్నారు. నియంతలను తలపిస్తున్న జగన్ రాక్షస పాలన అంతమే లక్ష్యంగా ప్రజలు ధ్వజమెత్తి వైసీపీ పార్టీకి చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వైసీపీ పాలన అసమర్ధతతో దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రా తయారైందన్నారు. ప్రజల కష్టాలను తెలుసుకుని, వారి కన్నీళ్ళు తుడిచి వారికి భరోసా కల్పించేందుకు కుప్పం నుంచి లోకేష్ నేడు తొలి అడుగు వేస్తున్నాడన్నారు. 400 రోజులు 4000వేల కిలోమీటర్లు పాదయాత్రగా ప్రజలతో మమేకం అవుతూ రాష్ట్రమంతా ప్రతి ధ్వనిస్తున్న యువగళం ఒక చరిత్రగా నిలిచిపోయేలా అందరు పాదయాత్రలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక పూజల్లో టీడీపీ నేతలు కొమారి.విజయమ్మ, ధర్మవరం.గణేష్‌కుమార్, కంచి.మల్లిఖార్జునరెడ్డి, కె.వేణుగోపాల్, కల్వకుంట్ల.భాస్కర్, వీరమల్లు.చంద్ర, ఎనికిపాటి.చెంగయ్య, సిద్ధకళాచారి, మన్నార్‌స్వామి, హఫీస్, ఎస్.సుబ్బారావు, తురక.శ్రీనివాసులు, తల్లంబాలు, రషీద్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రేబాల సెక్రటరీకి ఘన సన్మానం



బుచ్చి జనవరి 29 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామం సెక్రటరీ శ్యామ్‌ని ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు,డిపిఒ చేతుల మీదుగా అవార్డు అందుకున్న శుభ సందర్భంగా గ్రామ సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ,ఎంపిటిసి సభ్యులు రమణమ్మ ఆయనను శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు లఘుంతోటి మస్తానయ్య ,దయాకర్‌రెడ్డి,నాగసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, టి వెంకటరమణారెడ్డి, పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు.ఈకార ్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## ఎంఇఒ దిలీప్‌కుమార్‌ని సన్మానించిన జిల్లా అధికారి



బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త బు చ్చిరెడ్డిపాళెం ఎంఇఒ దిలీప్‌కుమార్‌ని జిల్లా అకాడమిక్ మో నిటరింగ్ అ ధికారి సుధీర్‌కుమార్ శాలువాలు క ప్పి పూలమాల వేసి ఘనంగా సన్మా నించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతు దిలీప్‌కుమార్ మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయుడుగా, మం డల విద్యాశాఖాధికారిగా పలు ప్రశం సలు అందుకు న్నారని ప్రశంసిం చారు.ఆయన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 74 వ గణతంత్ర వేడుకల సందర్భంగా అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు.ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గోన్నారు.

## ఏఎస్‌డబ్ల్యూ మనోజ్‌కు గణతంత్ర అవార్డు




**కోవూరు,జనవరి 27ప్రభాతవార్త :** కోవూరు సాంఘిక సంక్షేమ శాఖలో ఏఎస్‌డబ్ల్యూగా పనిచేస్తున్న వి. మనోజ్ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందు కున్నారు. ఏఎస్‌డబ్ల్యూగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఈ 4 సంవత్సరాల కాల వ్యవధిలో వసతి గృహాల్లో పరిస్థితులు మెరుగు పడేలా చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను విద్యార్థులకు అందేలా ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం తన పరిధిలో ఉన్న అన్ని వసతి గృహాల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఆట, పాటల పోటీలు నిర్వహించిన వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే కాకుండా ప్రతి కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందించేలా మనోజ్ ప్రత్యేక దృష్టి సారించారు. దీనికి తోడు తన పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు మండలాల్లో ప్రభుత్వం అందజేస్తున్న జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన అమలులలో ప్రత్యేక దృష్టి సారించారు. సాంఘిక సంక్షేమ శాఖలో మంచి ప్రతిభ కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మనోజ్ అవార్డు తీసుకోవడం పట్ల సహచర ఏఎస్‌డబ్ల్యూలు, సంక్షేమాధికారులు, వసతి గృహ సిబ్బంది ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## బ్రిటీష్ జీవోతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న జగన్



**నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త- వైద్యం** జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆయన సాగిస్తున్న అసమర్ధ పాల నను కప్పి పుచ్చుకునేందుకు ప్రయత్ని స్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు పాలనను పక్కన పెట్టి, బ్రిటీష్ పరిపాలన నాటి జీవో నంబర్-1ని ప్రవేశపెట్టి తన కక్షను ప్రతిపక్షాల తీర్చుకుంటున్నాడని భారతీయ జనతా పార్టీ గుం డ్లపల్లి.భరత్‌కుమార్ ధ్వజమెత్తారు. శుక్ర వారం నగరంలోని భారతీయ జనతా పా ర్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన వి లేఖరుల సమావేశం నిర్వహించారు. గత మూడున్నరేళ్ళలో రాష్ట్రంలో రాక్షస పా లన కొనసాగుతోందని భరత్ ఆరోపిం చా రు. జిల్లాలోనే కాక, రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జరిగిన దాఖలాలే లేవన్నారు. అతి త్వరలోనే జగన్ పాలనకు ముగింపు రానుందని గుండ్లపల్లి అన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి.ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆగ డాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నా యన్నారు. దళితులపై ఆయన అరాచకాలు ఆకాశాన్నంటుతున్నాయని భరత్ ఆ రోపించారు. ప్రతిపక్షాలను చూసి వైసీపీ నేతలు, జగన్ బెంబేలెత్తిపోతూ జీవో నం బరు-1ని అమలు చేస్తున్నారని విమర్శిం చాడు. ప్రభుత్వం పేదవారికి సరఫరా చేస్తున్న బియ్యాన్ని కొంతమంది బడా వ్యక్తులు బొక్కేస్తున్నారని దుయ్యబట్టారు. వీటన్నింటిపై 28న ఉదయం 9గంటలకు కావలి నియోజకవర్గంలో ముసునూరు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి దళితమోర్చా భరోసా యాత్ర ప్రారంభమై ఉలవపాళ్ళ వరకు కొనసాగుతుందన్నార. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్రె .శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కుడు ముల.గిరికుమార్‌గౌడ్, జిల్లా కోశాధికారి పెద్దరోశయ్య, అశోక్‌నాయుడు, దాంగే.నాయుడు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో దేవాలయ పున:నిర్మాణానికి విరాళం



**కందుకూరు,జనవరి27,ప్రభాతవార్త** గ్రామ దేవతల్లో అగ్రామి శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణ పనులు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి.పలువురు దాతలు ఎమ్మెల్యే పిలుపుకు స్పందించి సహకారం అందిస్తున్నారు.శుక్రవారం గుమ్మళ్ల మాల్యాద్రి ధర్మపత్ని వెంకటలక్ష్మీ 25,116లు,కనమర్లపూడి రవిశంకర్ 25,116లు,పబ్బిశెట్టి వరదరాజా ధర్మపత్ని కమల గ్రాము బంగారానికి సంబంధించి 5,721లను ఎమ్మెలే య్ మహీధర్‌రెడ్డి సమక్షంలో అభివృద్ధి కమిటి సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన అంకమ్మతల్లి దేవాలయం మరి కొన్ని రోజుల్లో పున:నిర్మాణ పనులు పూర్తి చేసుకుని భక్తులకు అందుబాటులోకితెచ్చే విధంగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.ఇప్పటికే చాలామంది దాతలు గుడి నిర్మాణానికి సహాయసహకారాలు అందిస్తున్నారని వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండూరి వసంతరావు, వెంకటరెడ్డి,ఆవుల మాధవరావు ఉన్నారు.

## విద్యార్థిని సత్కరించిన ఉపాధ్యాయులు



అల్లూరు **జనవరి 27 ప్రభాతవార్త :** అల్లూరు మండలం, నార్త్‌మోపూరు నగరపంచాయితిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు గణతంత్రవేడుకల భాగంగా ప్రధానోపాధ్యాయిని రాజ్యలక్ష్మి మరియు ఉపా ధ్యాయులు, 10వ తరగతి చెందిన విద్యార్థిని పాలేటి త్రైవల్యకు " జాతీయ బాలికల దినోత్సవం" సందర్భంగా, జనవరి 24వతేదిన, నెల్లూరు, కలెక్టర్ వారి కార్యాలయంలోని, తిక్కన భవనం నందు జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమలో జిల్లా వ్యాసరచనల పోటీల్లో ద్వితీయ స్థానం సాదించినందుకు ప్రత్యేకంగా అభినందించి, సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయిని రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య చేతుల మీదగా సర్టిఫికెట్, మెమోంటో మరియు నగదు బహుమతి పోందడం, తమ పాఠశాల పేరును మరింత ఇనుమడింప జేసినందుకు గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపధ్యాయులు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

## సిఎంఎ-కాట్ ఫలితాల్లో రావూస్ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,జనవరి27 ప్రభాతవార్త-విద్య** శుక్రవారం విడుదలైన సిఎంఏ-క్యాట్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఆలిండియా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులను సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.కింజాల్ జైన్ 168 మార్కులతో ఆల్ ఇండియా ప్రధమస్థానాన్ని కైవశం చేసుకున్నారని, అలాగే ఎల్.చెంచు అరవింద్ 166మార్కులతో ద్వితీయస్థానాన్ని, ఎస్‌కె సోనియానాజ్ 165 మార్కులతో తృతీయస్థానాన్ని దక్కించుకున్నారన్నారు. మెదటి బ్యాచ్ లోనే తమ విద్యార్థులు ఆలిండియా ప్రధమర్యాంకులు కైవశం చేసుకోవటం గర్వకారణమన్నారు. టాప్ ర్యాంకులు సాధించేందకు విద్యార్థులకు ప్రోత్సహించిన అధ్యాపకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్,డిగ్రీ, సిఎ,సిఎంఏ లలో తమ విద్యార్థులు అగ్రగామిగా నిలుస్తున్నారన్నారు.డైరెక్టర్ వై.శివసంకేత్ మాట్లాడుతు ఒత్తిడి లేని విద్యను అత్యాధునిక సాంకేతిక ద్వారా విద్యార్థులకు బోధిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో తమ విద్యార్థులు ఇంకా మంచి ఫలితాలు సాదించాలని కోరారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ శివారెడ్డి, ప్రిన్సిపాల్ అర్జున్ సింగ్, విక్రమ్, అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు జనవరి 24 ప్రభాతవార్త :** భారతదేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమానికి శ్రీకారం చుట్టారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కొడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో మరియు మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస్ఆర్ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలోని లబ్ధిదారుల కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, వివరాల సంబంధించిన కరపత్రాలు అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమానికి పెద్ద పీట వెశారని వెల్లడించారు. అవినీతికి తావులేకుండా మూడున్నర సంవత్సరంలో దాదాపు 1లక్ష 85కోట్ల రూపాయలను పార్టీలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలకు అందిచడం జరిగిందని అన్నారు. ఇకపోతే కమెడియన్ నారా లోకేష్ పాదయాత్ర మొదలు పెట్టాడని, ఈ పాదయాత్రకు రూ.15కోట్లు ఖర్చు చేశారని అన్నారు. పాదయాత్ర ఎందుకు మొదలుపెట్టాడో నారా లోకేష్‌కే తెలియదని పేర్కొన్నారు. ఈ పాదయాత్రను నారాలోకేష్ ఎంత వరకు చేస్తాడో అని అందరికి అనుమానాలు ఉన్నాయని మధ్యలో ఆపి వెళ్లిపోయినా ఆశ్చర్యపడాలసిన పరిస్థితి లేదన్నారు. అంతేకాక నారా చంద్రబాబు ఒక క్రిమినల్ అన్నది అందరికి తెలిసిన విషయమని వెల్లడించారు. ఈ పాదయాత్రలో చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులను రెచ్చగొట్టి, గొడవలు చేయించి, ఆ గొడవలు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేయించారని చెప్పగలిగిన సామర్థ్యం చంద్రబాబుకు ఉన్నదన్న విషయం అందరికి తెలుసు అని తెలిపారు. కాబట్టి లోకేష్ పాదయాత్ర జరుగు అయా ప్రాంతాల వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు వైఖరిని గుర్తించి సమన్వంగా, సమయస్ఫూర్తితో నడుచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, జెడ్పీటీసీ సరోజనమ్మ, తహసీల్ధారు రమాదేవి, ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్ధసారధి, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఓ వసంతకుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, వ్యవసాయ అధికారి లక్ష్మి, ఆర్ఐ మల్లికార్జున్, యల్లాయపాలెం విఆర్‌ఓ వెంకటరావు, కార్యదర్శి మధుసూదన్‌రావు, గ్రామ సర్పంచ్, మండల వైసిపి నాయకులు ఇసనాక సునీల్‌రెడ్డి, నీలకఠం శ్రీధర్‌రెడ్డి, పిట్టు సూర్యనారాయణ, కాకి శ్రీనివాసులు, కాకి సుమన్, చక్కా మనోహర్, కంబాకం కృష్ణ, కరిముల్ల, ప్రసన్న, మల్లి, తిరపతయ్య గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.